
సాక్షి
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 10 । సెప్టెంబర్ । 2023



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 524.30 అడుగుల వద్ద ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 11,956 క్యూసెక్కులు విడుదలవుతోంది.



పేరంటాలమ్మ సేవలో..

రామవరప్పాడు: స్థానిక శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మను దేవదాయ, ధర్మదాయ శాఖ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.



ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మను దర్శించుకునేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు శనివారం భారీగా తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది.

న్యూస్‌రీల్

శ్రీవారి లడ్డూ ప్రసాదాల విక్రయం



విజయవాడ కల్చరల్: స్థానిక పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపంలో తిరుమల వేంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదాలను శనివారం విక్రయించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలను భక్తులకు చేరువచేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా రెండో శనివారం విక్రయిస్తున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుంచి వచ్చిన శ్రీవారి భక్తులు నాలుగు వేల లడ్డూలను కొనుగోలు చేశారు. దాతలు ఎస్.మోహనరావు, లక్ష్మి, జి.వి.సురేంద్రనాథ్, జి.వి.శిరీషకుమారి, ఇ.కృష్ణమూర్తి, లక్ష్మీకుమారి, వేణు, మౌనిక సహకారంతో 700 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు.

12న గుడివాడలో జాబ్ మేళా

గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కృష్ణాజిల్లా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు ఈ మేళా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు వయసు ఉండి, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన వారు దీనికి అర్హులని సూచించారు. నెలకు కనీస వేతనం రూ.10 వేలు గరిష్ఠంగా రూ.35 వేల వరకు ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను స్కిల్ డెవలప్‌మెంట్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 79819 38644, 98488 19682 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో 13,511 కేసుల పరిష్కారం



చిలకలపూడి(మచిలీపట్నం): ఉమ్మడి కృష్ణా జిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 13,511 కేసులను పరిష్కరించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 42 బెంచ్‌ల ద్వారా లోక్ అదాలత్ నిర్వహించామని పేర్కొన్నారు. 12,819 క్రిమినల్, 224 సివిల్, 143 చెక్ బౌన్స్, 257 ప్రీలిటిగేషన్ కేసులు, 68 మోటారు వాహన ప్రమాద క్లయిమ్‌లను పరిష్కరించామని వివరించారు. 68 మోటారు వాహన ప్రమాద క్లయిమ్‌లకు సంబంధించి రూ.3,22,25,000 నష్టపరిహారంగా ఇచ్చేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయని తెలిపారు. 257 ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరించి అవార్డులు జారీ చేశామని పేర్కొన్నారు. మచిలీపట్నం కోర్టులో 2,082 కేసులు, విజయవాడ 3,037, గుడివాడ 630, నందిగామ 1056, నూజివీడు 1,300, మైలవరం 192, జగ్గయ్యపేట 783, బంటుమిల్లి 516, కైకలూరు 1,022, తిరువూరు 345, గన్నవరం 988, అవనిగడ్డ 498, మొవ్వ 727, ఉయ్యూరు కోర్టులో 335 కేసులను పరిష్కరించామని పేర్కొన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి జాతీయ లోక్‌అదాలత్ దోహదపడుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా 42 బెంచ్‌ల ద్వారా శనివారం లోక్‌అదాలత్ నిర్వహించారు. మోటారు వాహన ప్రమాద బీమా కేసుకు సంబంధించి చిల్లిముంత వెంకటకృష్ణమోహన్‌కు రూ.1.30 లక్షల చెక్కును జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక చేతుల మీదుగా అందించామన్నారు.

టీడీపీ స్కిల్
ప్రజా స్పందన నిల్

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబును అరెస్టు చేయడంతో ఇన్నాళ్లకు పాపం పండిందంటూ ప్రజలు చర్చించుకున్నారు. తమ అధినేత అరెస్టు నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నించినా ప్రజల నుంచి స్పందన కరువైంది. తప్పు చేస్తే చట్టం పరిధిలో ఎవరైనా ఒకటే, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినంత మాత్రాన అవినీతికి పాల్పడితే అరెస్ట్ చేయరా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా జనజీవనం సాధారణంగా కొనసాగింది.

- స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో నిందితుడు చంద్రబాబు అరెస్ట్
- ప్రజలను రెచ్చగొట్టేందుకు టీడీపీ నేతల యత్నం
- పట్టించుకోని ప్రజలు, సామాన్య కార్యకర్తలు
- హౌస్ అరెస్టుల పేరుతో టీడీపీ నేతలు ఇళ్లకే పరిమితం
- విజయవాడలో యథావిధిగా జనజీవనం
- శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల ముందస్తు జాగ్రత్తలు



విజయవాడ కోర్టుల వద్ద బందోబస్తు విధుల్లో పోలీసులు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు నాయుడి పాపం పండింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి, ఏ1 నిందితుడైన ఆయనను పోలీసులు నంద్యాలలో శనివారం ఉదయం అరెస్ట్ చేసి రోడ్డు మార్గాన గుంటూరు జిల్లా తాడేపల్లి పరిధిలోని కుంచనపల్లి సీఐడీ కార్యాలయానికి తరలించారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రజలు, పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే కుట్రలకు టీడీపీ నేతలు తెరలేపారు. అయితే ప్రజలు, పార్టీ సామాన్య కార్యకర్తల నుంచి స్పందన లభించలేదు. దీంతో టీడీపీ నేతలు హౌస్ అరెస్టుల పేరుతో ఇళ్లకే పరిమితమయ్యారు. కొంత మంది పోలీసులకు ఫోన్‌చేసి, తమను హౌస్ అరెస్ట్ చేయాలని కోరడం గమనార్హం. టీడీపీ నేతలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారని, పెద్ద ఎత్తున జనాలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వస్తున్నారని, పచ్చ మీడియా ఊదరగొట్టినా సామాన్య ప్రజలు పట్టించుకోకపోవడం గమనార్హం. అక్కడక్కడా కొంత మంది తెలుగుదేశం కార్యకర్తలు నామమాత్రంగా కొద్దిసేపు నిరసన తెలిపి మిన్నకున్నారు. 'తప్పు చేస్తే చట్టం పరిధిలో ఎవరైనా ఒకటే. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినంత మాత్రాన అవినీతికి పాల్పడితే అరెస్ట్ చేయరా? ఇప్పుడు జరిగింది అదేగా' అంటూ ప్రజలు చర్చించుకున్నారు. ఎన్నో కుంభకోణాలు చేసి, అవినీతికి పాల్పడినా వ్యవస్థలను మేనేజ్ చేసుకొని, అరెస్టు కాకుండా స్టేలతో కాలం వెళ్లదీసే చంద్రబాబు పాపం ఇన్నాళ్లకు పండిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టును స్వాగతిస్తూ విజయవాడలోని కోర్టు సమీపంలో సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆకుల వెంకటేశ్వరరావు స్వీట్లు పంచడం గమనార్హం.

యథావిధిగా కార్యకలాపాలు

టీడీపీ నేతలు అల్లర్లు సృష్టించాలని, ప్రజలను రెచ్చగొట్టినా ఎవరూ పట్టించుకోలేదు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రజల దైనందిన కార్యకలాపాలు యథావిధిగా సాగాయి. ముందస్తుగా ఆర్టీసీ బస్సులను కొద్దిసేపు నిలిపివేసినా ఆ తరువాత యథావిధిగా నడిపారు. వ్యాపార, వాణిజ్య దుకాణాల్లో మామూలుగానే కార్యకలాపాలు కొనసాగాయి. విజయవాడలో ముఖ్య కూడళ్లలో పోలీస్ పికెట్‌ల ఏర్పాటు తప్ప, ఆందోళనకు దిగిన ప్రజలు ఎక్కడా కనిపించలేదు. టీడీపీకి ఆయువు పట్టులా ఆ పార్టీ నాయకులు భావించే ఉమ్మడి కృష్ణా జిల్లాలోనే చంద్రబాబుపై ప్రజల నుంచి కనీస స్పందన లేకపోవడం పార్టీ శ్రేణులను సైతం విస్మయానికి గురిచేసింది. ముందస్తు జాగ్రత్తగా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. విజయవాడలోని సిటీ కోర్టు కాంప్లెక్స్, ప్రభుత్వాస్పత్రి వద్ద పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకుని, కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. లోకేష్ యువగళం పాదయాత్రను విరమించుకొని, ఉండవల్లిలోని తన ఇంటికి చేరుకున్నారు. అరెస్ట్ ద్వారా ప్రజల్లో సానుభూతి వచ్చేలా నాటకానికి తెరలేపారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సైతం విజయవాడ చేరుకొని చంద్రబాబును కలుస్తారనే ప్రచారం జరిగింది. మొత్తం మీద చంద్రబాబు అరెస్ట్‌ను రాజకీయంగా వాడుకొని, లబ్ధి పొందాలనే ప్రయత్నానికి ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో టీడీపీ బొక్కబోర్లా పడిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

బాబు బండారం బయట పడింది



అధికారాన్ని అడ్డు పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రూ.కోట్ల కొద్దీ ప్రజాధనాన్ని లూటీ చేశారు. అవినీతికి పాల్పడి అడ్డంగా దొరికిపోయి ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రయత్నించడం సిగ్గుచేటు. ఇంతకాలం తాను నిప్పునని, నిజాయతీ పరుడినని బుకాయించిన చంద్రబాబు బండారం స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంతో బయట పడింది. ఆయన ఇంకా ఎన్ని కుంభకోణాలకు పాల్పడిందీ తేలాలి.

– కె.రక్షణనిధి, తిరువూరు ఎమ్మెల్యే

స్టేలు తెచ్చుకునే సీజన్ పోయింది



చంద్రబాబునాయుడు స్టేలు తెచ్చుకొనే సీజన్ పోయింది. ఇక ఆయనను కాపాడే వారు లేరు. ఎన్టీ రామారావు ఆత్మ శాంతించిన రోజు నేడు. కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేయడం అక్రమం కాదు. అత్యంత ఆవశ్యం. రూ.371 కోట్ల ప్రభుత్వ ధనాన్ని దోచుకు తిన్నట్లు తేలింది. ఇలా దోచుకుని తినడానికేనా మళ్లీ ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరేది?

– సామినేని ఉదయభాను, ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే

బాబులా దిగజారిన వారు లేరు



చంద్రబాబు పాలన అందిన కాడికి దండుకోవడమే ధ్యేయంగా సాగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాష్ట్ర ముఖ్యమంత్రీ ఇన్ని కోట్ల రూపాయలను షెల్ కంపెనీల పేరిట దోచుకోలేదు. పూర్తి విచారణ తరువాతే చంద్రబాబును అరెస్టు చేశారు. అడ్డంగా దొరికిన బాబుకు జనసేన, సీపీఐ, బీజేపీ నేతలు రాజకీయ కక్ష అంటూ ముసుగు వేసి అండగా ఉంటున్నారు. చంద్రబాబుకు మద్దతు ఇస్తే వారు కూడా అవినీతి పరులుగా ముద్రపడతారు.

– ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్

తగిన శిక్ష పడాలి



చంద్రబాబు పాపం ఇన్నాళ్లకు పండింది. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అక్రమ మార్గాన టీడీపీని హస్తగతం చేసుకుని ఆయన చేయని పాపం లేదు. తప్పులు చేస్తూ అన్ని వ్యవస్థలనూ నియంత్రిస్తూ అక్రమాలకు పాల్పడ్డ ఘనుడు చంద్రబాబు. ప్రజాధనాన్ని పక్కదారి పట్టించి ఎన్నెన్నో మోసాలకు పాల్పడ్డారు. జనం నుంచి పుట్టిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే వెన్నుపోటు నుంచి పుట్టిన నాయకుడు చంద్రబాబు. చంద్రబాబు పాపం పండి అరెస్టయ్యారు. తగిన శిక్ష పడాల్సిందే.

– తుమ్మల చంద్రశేఖర్ (బుడ్డి), కమ్మ కార్పొరేషన్ చైర్మన్

చంద్రబాబుకు శిక్ష ఖాయం



చంద్రబాబు అవినీతి బండారం ఆధారాలతో బయటపడింది. ఇక ఆయన తప్పించుకోలేరు. ఈ వ్యవహారంలో శిక్ష పడడం ఖాయం. స్కిల్ డెవలప్‌మెంట్‌లో జరిగిన స్కామ్ గురించి కాకుండా టీడీపీ నాయకులు సొల్లు మాట్లాడుతున్నారు. దగ్గుబాటి పురందరేశ్వరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా కాక చంద్రబాబు వదినలా మాట్లాడుతున్నారు. ఆమె చంద్రబాబును అడ్డుపెట్టుకుని ఎంపీ అవ్వాలని చూస్తున్నారు. ఈ స్కాం గురించి 2018 లోనే కేంద్ర సంస్థ ప్రశ్నించింది. పురందరేశ్వరి కేంద్ర దర్యాప్తు సంస్థలను కూడా తప్పు పట్టగలరా?

– వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే

సమగ్ర విచారణ తర్వాతే అరెస్టు



ప్రముఖ కంపెనీ పేరుతో వందల కోట్లు కాజేయటం చంద్రబాబుకే చెల్లింది. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబు పాత్ర లేదనడానికి, రాజకీయ కక్షతో అరెస్ట్ చేశారనడానికి ఆస్కారం లేదు. షెల్ కంపెనీలు ఎలా ఏర్పాటు చేశారు, నిధులు ఎలా మళ్లించారనే విషయాలపై అసెంబ్లీ సాక్షిగా పూర్తి స్థాయిలో చర్చ జరిగింది. ఈ కుంభకోణంలో ప్రభుత్వానికి రూ.371 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. సమగ్ర విచారణ తరువాతనే చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేసింది.

– డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, నందిగామ ఎమ్మెల్యే

చంద్రబాబు పాపం పండింది



ఇన్నాళ్లు తనపై ఉన్న అభియోగాలపై వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ స్టే తెచ్చుకున్న చంద్రబాబు పాపాలు పండి అరెస్ట్ అయ్యారు. స్కాములకు చంద్రబాబు కొత్త భాష్యం నేర్పించారు. షెల్ కంపెనీలను అడ్డంపెట్టుకుని ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ ధనం దోచేశారు. ప్రజాధనాన్ని దోచుకున్న వ్యక్తికి శిక్ష తప్పదు. దీనిపై జీఎస్టీ ఇంటెలిజెన్స్, ఐటీ, ఈడీ, సెబీ వంటి కేంద్ర సంస్థలు కూడా పూర్తిస్థాయిలో విచారణ చేసి అక్రమాలు జరిగాయని నిర్ధారణకు వచ్చాయి. ఈ కేసులో ఇద్దరు నిందితులను ఎప్పుడో దేశం దాటించారు. జైలుకు వెళ్లడం తప్పదని చంద్రబాబుకు ముందే తెలుసు. అందుకే రెండు రోజుల కిందటే సానుభూతి రాజకీయాలు మొదలు పెట్టారు.

– దేవినేని అవినాష్, వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి

తెలుగు సాహితీమూర్తులు తేజోదీప్తులు



సభలో మాట్లాడుతున్న అధికారభాషా సంఘం చైర్మన్ విజయబాబు

ఏపీ అధికారభాషా సంఘం చైర్మన్ విజయబాబు

విజయవాడ కల్చరల్: తెలుగు సాహితీమూర్తులు తేజోదీప్తులని, వారి సాహిత్య సేవలను ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం చైర్మన్ పి.విజయబాబు అన్నారు. శ్రీదేవి కళానాట్య మండలి, గుమ్మడి జయరాజ్ కళాపీఠం, సాయి హృదయ నాట్య మండలి ఆధ్వర్యంలో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన సత్యహరిశ్చంద్ర జాతీయ పద్యగాన పోటీలను గాంధీనగర్‌లోని కొత్తా పూర్ణానందం విలాస్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి శనివారం ప్రారంభించారు. అనంతరం విజయబాబు మాట్లాడుతూ.. పద్యనాటకం తెలుగు వారి ఆత్మ అని, దానికి పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో కవి జాషువా వంటి సాహితీమూర్తులు అరుదుగా కనిపిస్తారని, ఆయన జీవితంలో జరిగిన అనేక ఘటనలు మహోజ్వలగా తీర్చిదిద్దాయని వివరించారు. బలిజేపల్లి రచించిన హరిశ్చంద్ర నాటకం తెలుగు నాటకరంగంలో విశిష్ట స్థానం దక్కించుకుందని కొనియాడారు. డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజారెడ్డి పద్యనాటక పోటీల నిర్వాహకుల కృషిని అభినందించారు. వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం కృష్ణా జిల్లా అధ్యక్షుడు గుమ్మడి విజయకుమార్ మాట్లాడుతూ.. ఈ పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. కార్పొరేటర్ బాలి గోవింద్, రంపచోడవరం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఇట్టా విఠల్, రంగస్థల ప్రముఖులు అగురు త్రినాథ్ నాయుడు, గుమ్మడి జీవన్‌కుమార్, చింతలపూటి నాగేశ్వరరావు, మొట్రు ఆంథోని పాల్గొన్నారు. పద్యగాన పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 30కి పైగా జట్లు పాల్గొన్నాయి.

16న బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

మచిలీపట్నంటౌన్: ఉమ్మడి కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన అండర్-14, అండర్-17 బాలబాలికల బాస్కెట్ బాల్ జిల్లా జట్లను ఎంపిక చేస్తామని స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి తోట అజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూజివీడులోని బీఐఎస్ సీబీఎస్ఈ స్కూల్ ఆవరణలో ఈ ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.. క్రీడాకారులను సకాలంలో హాజరయ్యేలా చూడాలని వ్యాయామ ఉపాధ్యాయులు కోరారు. మరిన్ని వివరాలకు 84998 14311 సెల్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

మేరిమాత పుణ్యక్షేత్రం.. శతాబ్ది వైభవం

- శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించిన బిషప్ రాజారావు
- మేరిమాత స్వరూపంతో భారీ ఊరేగింపు
- వేలాదిగా పాల్గొన్న ఏసుక్రీస్తు విశ్వాసులు



దివ్య బలిపూజ సమర్పిస్తున్న బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు తదితరులు

గుణదల (విజయవాడ తూర్పు): క్రైస్తవ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న గుణదల మేరిమాత పుణ్యక్షేత్రం శతాబ్ది ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ గాబ్రియేలు, పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు పుణ్యక్షేత్ర ప్రధానాలయం వద్ద లూర్థుమాత శతాబ్ది ఉత్సవాల జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. శతాబ్ది ఉత్సవాల పుణ్యక్షేత్ర చరిత్రతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. కొండ దిగువన ఉన్న బిషప్ గ్రాసి పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సమష్టి దివ్యబలి పూజ సమర్పించారు. అనంతరం భక్తులకు బిషప్ రాజారావు సందేశమిచ్చారు. గుణదల మాత నిష్కళంక మాతగా భక్తుల నీరాజనాలు అందుకుంటోందని పేర్కొన్నారు. లోక రక్షకుడైన క్రీస్తుకు తల్లిగా, పవిత్రమాతగా విరాజిల్లుతోందన్నారు. గుణదల పుణ్యక్షేత్రం ఈ శతాబ్ది ఉత్సవాలతో చరిత్రలో నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీకగా ఈ పుణ్యక్షేత్రం నిలిచిందన్నారు. ఈ పుణ్యక్షేత్రాన్ని స్థాపించి నాటి నుంచీ నేటి వరకూ అనేక మంది బిషప్‌లు, గురువులు ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అనంతరం సమష్టి దివ్యబలి పూజ సమర్పించి భక్తులకు సత్ప్రసాదాన్ని పంపిణీ చేశారు. సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, ఫాదర్ పసల థామస్, ఫాదర్ విజయకుమార్, ఫాదర్ కొలగాని మరియన్న, పలువురు గురువులు, మఠకన్యలు పాల్గొన్నారు.



మేరిమాత విగ్రహంతో భక్తుల ఊరేగింపు

పుణ్యక్షేత్ర చరిత్ర ఇదీ..

గుణదల కొండపై 1924వ సంవత్సరంలో ఫాదర్ అర్లాటి గురువు ప్రకృతి సిద్ధంగా ఉన్న ఓ గుహను గుర్తించారు. భక్తులను నిత్యం ఆశీర్వదించేలా మరియమాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. నాటి నుంచి ఏటా ఫిబ్రవరి 9, 10, 11 తేదీల్లో ఉత్సవాలు జరిపేందుకు నిర్ణయించారు. ఆలయ కమిటీ నిర్ణయం మేరకు ఉత్సవాలకు ముందుగా గురువులు, మఠకన్యలు, భక్తులను ఆధ్యాత్మికంగా సిద్ధం చేసేందుకు నవదిన ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. అనతి కాలంలో కతోలిక పీఠాధిపతులు గుణదల పుణ్యక్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కొండ మధ్య భాగంలో మరియమాత విగ్రహం వద్ద సమష్టి దివ్యబలి పూజలు నిర్వహించేందుకు బలిపీఠాన్ని ఏర్పాటు చేశారు. కొండ శిఖరాగ్రాన ఏసుక్రీస్తు శిలువను నిర్మించారు. కాల క్రమేణా గుణదల పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికుల సంఖ్య పెరిగింది. ఈ పుణ్యక్షేత్రానికి కులమతాలకు అతీతంగా భక్తులు నిత్యం వస్తుంటారు. ఏటా ఫిబ్రవరిలో జరిగే తిరునాళ్లకు లక్షల మంది భక్తులు తరలివచ్చి మరియమాతను దర్శించుకుని తరిస్తారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వత్సవాయి: వెనుక నుంచి వచ్చిన వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన వత్సవాయిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని డబ్బాకుపల్లి గ్రామానికి చెందిన ఏలేటి నాగేశ్వరరావు(59) ద్విచక్ర వాహనంపై వత్సవాయి నుంచి బోరకల్లు వెళ్తున్నాడు. ఆ సమయంలో పోలీస్‌స్టేషన్‌ సమీపంలో వెనుక నుంచి వచ్చిన మరో బైక్‌ అతన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. ఎస్‌ఐ అభిమన్యు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..

కంకిపాడు: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి మృతి చెందిన ఘటనపై స్థానిక పీఎస్‌లో శనివారం కేసు నమోదైంది. ఎస్‌ఐ కె.సుధాకర్‌ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కుందేరు గ్రామానికి చెందిన మరీదు శ్రీనివాసరావు అతని పెద్ద కుమారుడు హేమచంద్‌ (4)ను తన ద్విచక్ర వాహనంపై ముందు భాగాన కూర్చోపెట్టుకుని ఈనెల 5వ తేదీన నెప్పల్లి సెంటర్‌కు వచ్చాడు. తిరిగి కుందేరు వెళ్తుండగా స్థానికంగా ఉన్న కోళ్లఫారాల వద్దకు చేరుకునేటప్పుడు ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొంది. ఘటనలో ద్విచక్రవాహనంపై కూర్చున్న హేమచంద్‌ ఒక్కసారిగా ఎగిరి కిందపడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. తండ్రి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుధాకర్‌ తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

కంకిపాడు: ద్విచక్ర వాహనాన్ని వ్యాన్‌ ఢీకొన్న ఘటన కొణతనపాడు అడ్డరోడ్డు వద్ద జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. ఘటనలో మహిళ మృతి చెందింది. ఎస్‌ఐ కె.సుధాకర్‌ తెలిపిన వివరాల ప్రకారం పెడన పట్టణంలోని 4వ వార్డుకు చెందిన షేక్‌ చాందిని (45) కిరాణా షాపు నిర్వహిస్తోంది. శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై పెడన నుంచి విజయవాడ వెళ్తుండగా కొణతనపాడు అడ్డరోడ్డు వద్ద వన్‌వేలోకి వెళ్లింది. ఎదురుగా కంకిపాడు నుంచి ఉయ్యూరు వైపు వెళ్తున్న వ్యాన్‌ తన ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. చాందిని కిందపడి గాయపడింది. స్థానికులు ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి కుమారుడు నాగూర్‌ షరీఫ్‌ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

దుర్గమ్మ సన్నిధిలో నారా భువనేశ్వరి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, ఎన్టీఆర్‌ తనయుడు నందమూరి రామకృష్ణ ఇతర కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భువనేశ్వరి, రామకృష్ణలకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.



ఆశీర్వచన మండపంలో భువనేశ్వరి, రామకృష్ణ తదితరులు

ఆనందాల పందిరి..



రాయచోటి కళాశాల 1978-79 టెన్త్‌ బ్యాచ్‌ పూర్వ విద్యార్థులు

రాయచోటి కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గాంధీనగర్‌(విజయవాడసెంట్రల్‌): పూర్వ విద్యార్థుల కలయిక సందడిగా సాగింది. పాఠశాల మిత్రులు గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. నగరంలోని ఏపీ టూరిజం బెరంపార్క్‌లో శనివారం రాయచోటి ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో 1978-79 విద్యాసంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. సమ్మేళనంలో ఏపీ సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి ముఖ్య కార్యదర్శి ధనుంజయరెడ్డి పాల్గొని తనతో పదో తరగతి చదివిన క్లాస్‌మేట్స్‌ను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, ఏపీ ఫుడ్‌ ప్రాసెసింగ్‌ సొసైటీ చీఫ్‌ ఎగ్జిక్యూటివ్‌ ఆఫీసర్‌ లక్కిరెడ్డి శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగిన అపూర్వ సమ్మేళనంలో అదే బ్యాచ్‌ లో చదివిన ధనుంజయరెడ్డితో పాటు 48 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ధనుంజయరెడ్డితో కలిసి చదవడం మాకెంతో గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర పరిపాలనలో ముఖ్య హోదాలో చేస్తున్న ధనుంజయరెడ్డితో రాయచోటి గ్రామానికి, తమకు గర్వంగా ఉందన్నారు. రాయచోటి నుంచి వచ్చిన మిత్రులు ధనుంజయరెడ్డి, శ్రీధర్‌రెడ్డితో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ధనుంజయరెడ్డి మాట్లాడుతూ తనను బ్యాచ్‌మేట్‌గా మాత్రమే చూడాలని కోరారు. తనను గౌరవిస్తూ మాట్లాడి మీ నుంచి దూరం చేయవద్దని కోరారు. తన కోసం రాయచోటి నుంచి ఎన్నో వ్యయ ప్రయాసలతో ఇక్కడికి వచ్చి ప్రేమాభిమానాలు చాటిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. గ్రామానికి, తన క్లాస్‌మేట్స్‌ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానన్నారు. మిత్రుడు శ్రీధర్‌రెడ్డిని అభినందించారు.

నేడు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సమావేశం

పాత గుంటూరు: అరండల్‌పేట ఆరో లైనులోని ఐక్య ఫంక్షన్‌ హాలులో ఆదివారం వరల్డ్‌ ఆర్యవైశ్య మహాసభ నిర్వహించనున్నట్లు మహాసభ గుంటూరు శాఖ అధ్యక్షులు గోపవరపు శివ తెలిపారు. కృష్ణనగర్‌లోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి మహాసభ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. భవిష్యత్‌ కార్యాచరణపై ఆదివారం నిర్వహిస్తున్న మహాసభలో ముఖ్యఅతిథిగా వరల్డ్‌ మహాసభ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఎం.రవీంద్రబాబు, గార్లపాటి రవికిరణ్‌, చింతా నాగేశ్వరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్‌

EDUCATION

- శ్రీనివాస టిస్టిష్‌ ఎడ్యుకేషన్‌: 100% పాస్‌ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940
- ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discontinued) Exams in September/October ✆ 73383 76874

HOME TUITIONS

- ప్రత్యూష (ఆన్‌లైన్‌ & హోమ్‌) ట్యూషన్స్‌: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్‌ ట్యూటర్స్‌ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

పారా మెడికల్‌

- MPHA కోర్సు/Sanitary ఇన్‌స్పెక్టర్‌ / సూపర్‌వైజర్‌ / Health అసిస్టెంట్స్‌ ఉద్యోగాలకు పనికివచ్చు కోర్సు. అడ్మిషన్లు జరుగుచున్నవి. సంప్ర॥ తమ్మినేని ఇనిస్టిట్యూట్‌. ✆ 98482 42880.

REAL ESTATE

- ఇళ్ళు, స్థలములు, ఫ్లాట్స్‌, అపార్ట్‌మెంట్స్‌, అమ్మదలచిన, కొనదలచిన వివరాలకు సంప్ర॥ లక్ష్మీ వెంకటేశ్వర రియల్‌ ఎస్టేట్స్‌, ప్రకాష్‌నగర్‌, VJA.ప్రొ॥ నాళం వెంకట్‌ ✆ 87123 07232
- గన్నవరంలో ఇళ్ళ స్థలములు కొనాలన్నా అమ్మాలన్నా రాయనగర్‌ నుండి మర్లపాలెం వైపు తారురోడ్డు ఫేసింగ్‌ 6 సెంటులలో చుట్టూ ప్రహరీతో PM.G రేకుల నిర్మాణం అమ్మకం. ✆ 9440577206
- తాడేపల్లి, ఉండవల్లి, మంగళగిరి మరియు రాజధాని ఏరియాలలో ప్లాట్లు అమ్మబడును, కొనబడును మరియు డెవలప్‌మెంట్‌కు తీసుకొనబడును. ఫోన్‌. 91774 36308

FLAT FOR SALE

- పద్మజ రెసిడెన్సీ బుద్ధవరం రోడ్డు, వాసవి కళ్యాణ మండపం ఎదురుగా, గన్నవరం 2 BHK (1150 SFT) ఫ్లాట్స్‌ అమ్మకానికి కలవు. గృహప్రవేశంకు సిద్ధంగా ఉన్నవి. ✆ 98666 27277
- విజయవాడ, పటమట, కరణం గారి బజారులో ఎన్‌టిఆర్‌ సర్కిల్‌ దగ్గర, 88 లక్షలకు కొత్త 3 బెడ్‌రూమ్‌ ఫ్లాట్‌ కబోర్డులు, గ్రిల్స్‌తో కలిపి అమ్మకం. ✆ 99084 37299
- విజయవాడ మురళీనగర్‌ స్టోర్‌ రోడ్‌లో 3 BHK Flats గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయి.కావలసిన వారు సంప్ర : 98484 81701, 98488 33688
- పెనమలూరు, శ్రీహరి గార్డెన్స్‌ West / North కార్నర్‌, 40 feet Roads న్యూ 3 BHK ఫ్లాట్స్‌ (ఫ్లోర్‌కి 1 ఫ్లాటు) విత్‌ కబోర్డ్స్‌, కార్‌ పార్కింగ్‌, లిఫ్ట్‌ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ఫోన్‌ : 99660 51786
- 2 BHK, 3 BHK అపార్ట్‌మెంట్లు అందుబాటు ధరకే అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్‌ వెనుక గేటెడ్‌ క్రిష్టల్‌ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్‌ చేయండి. ఫోన్‌ : 98480 82879
- కానూరు, సిద్ధార్థనగర్‌, 1st లైన్‌లో E/F, న్యూ 3 BHK ఫ్లాట్స్‌ (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్‌) ఫుల్లీ ఫర్నిష్డ్‌ విత్‌ కబోర్డ్స్‌, కార్‌ పార్కింగ్‌, లిఫ్ట్‌ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ఫోన్‌ : 79932 85116
- విజయవాడ, కానూరు, సిద్ధార్థ కాలేజి దగ్గర తూర్పు, పడమర ఫేసింగ్‌తో 2,300 చ.అ. ఫుల్లీ ఫర్నిష్డ్‌, 3 BHK ఫ్లాట్‌ 2 కార్‌ పార్కింగ్స్‌తో అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్‌. 95730 29663
- విజయవాడలో BSNL ఆఫీస్‌ మెయిన్‌ గేటు ఎదురు సందులో చుట్టుగుంట సెంటర్‌ JMD భవన్‌ G/Fలో లిఫ్ట్‌ సౌకర్యంతో ఫుల్‌ ఫర్నిష్డ్‌ 3 BHK (తూర్పు) ఫ్లాట్‌ అమ్మబడును. 94401 04646
- 2 BHK 203 AB Castle బోయపాటి మాధవరావు స్ట్రీట్‌ జమ్మిచెట్టు సెంటర్‌ మొగల్‌రాజపురం. ఫోన్‌ 7901377271.

HOUSE FOR SALE

- విజయవాడలో రూ. కోటి - కోటిన్నరలో క్రొత్త బిల్డింగ్స్‌, క్రొత్త 2 & 3 BHK ఫ్లాట్స్‌ మన్నలో బిల్డింగ్స్‌ వద్ద రోజుకి 8 వేలు అద్దె వచ్చు బిల్డింగ్‌తో కలిపి 25 సెంట్ల ల్యాండ్‌ అమ్మకం. ✆ 9346207177

LAND FOR SALE

- కృష్ణా జిల్లా పెదపూడి పంచాయతీ ఆఫీస్‌ నుండి మొవ్వ డొంక రోడ్‌ లో 3.04 ఎకరాలు, గన్నవరం ఎయిర్‌ పోర్ట్‌ (N H) ప్రక్కన 584.8 sq yards plot అమ్మకం. ✆ 89774 55505

AGRI LAND FOR SALE

- బాపట్లజిల్లా, కొరిశపాడు (మం.), దైవాలరావూరు గ్రామంలోని య6-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 99891 57441, 97047 96098

PLOT FOR SALE

- ఫ్లష్‌, ఫ్లష్‌. పోరంకి రాఘవ ఎస్టేట్స్‌ వారి కృష్ణాపురం కాలనీలో సౌత్‌ 60 అ॥ రోడ్డు వెస్ట్‌ 40 అ॥ రోడ్డుతో 36x57 కొలతతో 228 చ॥గ॥ లే అవుట్‌ ప్లాటు అమ్మకం. గ॥ 34,000/- ✆ 90003 33366
- విజయవాడ పెనమలూరులో ZPH స్కూల్‌ దగ్గరలో అతి తక్కువ ధరకే ఇండ్ల స్థలము సెంటు కేవలం 5 లక్షలు మాత్రమే. చ॥గ॥ 10,000/- ఇళ్ళ దగ్గరలో స్పాట్‌ రిజిస్ట్రేషన్‌ ✆ 95055 52130
- బ్యాంక్‌ /Govt ఎంప్లాయీస్‌కి మాత్రమే ఈ గొప్ప అవకాశం. విజయవాడ, పోరంకి పరిధిలో CRDA గేటెడ్‌ కమ్యూనిటీలో 59 లక్షలకే ఇండివిడ్యువల్‌ హౌస్‌ & ఓపెన్‌ ప్లాట్లు 70% లోన్‌తో ✆ 93911 91122, 95500 04922
- ఈడుపుగల్లులో సెంటు 4 లక్షలు, చలివేంద్రపాలెం లో ఈస్ట్‌ బైపాస్‌ అనుకొని సెంటు 2,50,000కే వెంటనే ఇల్లు కట్టుకునే స్థలాలు అమ్మకము. స్పాట్‌ రిజిస్ట్రేషన్‌. ✆ 94902 21722
- విజయవాడ, విశాలాంధ్రకాలనీ, డాక్టర్స్‌ కాలనీ, ఉడా కాలనీ, NGO's కాలనీ, జర్నలిస్ట్‌ కాలనీ, ముస్తాబాద రోడ్డు వైపు, లింగమనేని, జనచైతన్య లే-అవుట్‌ ప్లాట్లు కొనబడును, అమ్మబడును. ✆ 98491 24206
- శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌-విజయవాడ హైవే, రామోజీ ఫిల్మ్‌ సిటీ సమీపంలో, బాటా సింగారంలో 220 చ॥గ॥-2 ప్లాట్స్‌ (సౌత్‌ & నార్త్‌ ఫేస్‌) అమ్మకం ✆ 94409 45089
- రామలింగేశ్వర నగర్‌ (యనమలకుదురు) సాయిబాబా గుడి వెనుక, ముప్పవరపు లక్ష్మీపతి రోడ్‌ నందు, 206 చదరపు గజముల తూర్పు ఫేస్‌ స్థలము అమ్మకము. 94407 66825
- గన్నవరం-మల్లవల్లి ఇండస్ట్రియల్‌కోస్‌ దగ్గర 7 ఎకరాల మహాగని పెంట్హౌస్‌ 30 అ॥ రోడ్డు, కాంపౌండ్‌వాల్‌, కరెంటు, గెస్ట్‌హౌస్‌ సౌకర్యంతో 100, 150, 200 గ॥ల Plots స్పాట్‌ రిజి॥. ఫోన్‌ : 73372 04349. No Agents.
- ప్రభుత్వ మరియు బ్యాంక్‌ ఉద్యోగులకు మాత్రమే విజయవాడ బెంజిసర్కిల్‌ నుండి కేవలం 6 కి.మీ దూరంలో ప్రపోజ్డ్‌ 200 Ft ఔటర్‌ రింగ్‌రోడ్‌ను అనుకొని 12 ఎకరాల CRDA గేటెడ్‌ కమ్యూనిటీలో ఇండిపెండెంట్‌ హౌసెస్‌, ఓపెన్‌ ప్లాట్స్‌ బ్యాంక్‌ లోన్‌ సౌకర్యంతో కలవు. సంప్ర: 99666 66034
- తాడేపల్లి హైవేకి వాకబుల్‌ డిస్టెన్స్‌ అపార్ట్‌మెంట్స్‌, హౌసెస్‌ మధ్యలో వెంటనే ఇంటి నిర్మాణమునకు అనువైన రెసిడెన్షియల్‌ ప్లాట్లు అమ్మకం. స్పాట్‌ రిజి॥. ఫోన్‌ : 83339 16062
- కొమరవోలు గ్రామ పరిధిలో పామర్రు-గుడివాడ హైవే రోడ్డు అనుకొని వున్న KIRAN BABU'S DREAM CITY PHASE-3 CP No. 22/2017/VJA వెంచర్‌లో తూర్పు వైపు ప్లాటు నెంబర్‌ 38- 195 చ॥గజాలు, ప్లాటు నెంబర్‌ 45- 257.50 చ॥గజాలు, ప్లాటు నెంబర్‌ 35- 230.85 చ॥గజాలు, ప్లాటు నెంబర్‌ 46- 318.37 చ॥గజాలు. ప్లాటు ఏక బిట్టుగా మొత్తము 1000 చ॥గజాలు, అమ్మకమునకు కలదు. కమర్షియల్‌గా కూడా వాడుకోవచ్చు. కొనాలనుకొనేవారు సంప్రదించాల్సిన నెంబర్‌ ఏక మొత్తముగా కానీ ప్లాట్లు, విడివిడిగా కానీ అమ్మబడును. సంప్ర: 94402 00007, 94404 44336

SHOP FOR SALE

- VJA, గాంధీనగర్‌, ఐలాపురం హోటల్‌ దగ్గర, మెయిన్‌రోడ్డు ఫేస్‌, 200 చ.అ. షాపులు-3, 927 చ॥అ॥ షాపు-1, మంచి అద్దెలు వచ్చు కమర్షియల్‌ షాపులు అమ్మబడును ✆ 86606 77987

RENT / LEASE

- ప్రసాదంపాడులో కమర్షియల్‌ ఏరియాలో G+2 భవనం స్కూల్‌, హాస్టల్‌, హాస్పిటల్‌, ఆఫీస్‌కు అద్దెకు లేదా లీజ్‌కి ఇవ్వబడును. మొబైల్‌ ✆ 76749 66667

లీజుకు కావలెను

- గుడివాడ ఉయ్యూరు విజయవాడ నందు ప్రముఖ ప్లే స్కూలు కొరకు 500 గజాల ఖాళీ స్థలం లీజుకు కావలెను. సంప్రదించండి: 96678 99196

COMMERCIAL

- Commercial Building N/E Corner for Sale Suitable for Hospital / Shops / Offices 300-Sqy. 9600-Sft at Kokachalapathi Rao Street, Near Vijaya Talkies, Vijayawada, Ph: 7893397473, 9491756458

కమర్షియల్‌ ప్రాపర్టీస్‌ ఫర్‌ సేల్‌

విజయవాడ నగరానికి అత్యంత సమీపములో నేషనల్‌ హైవేకి అనుకొని కమర్షియల్‌ ప్రాపర్టీస్‌ ఫర్‌ సేల్‌ చదరపు గజం మీరు ఊహించని అతి తక్కువ ధరలలో సంప్ర.
పి.వి. కుమార్‌
9397837272
9642227272

SERVICES

- Bachelor Accommodation Single / Sharing fully furnished prime location with all amenities Cont: 9392193030

BUSINESS OFFER

- Old Mumbai ICE Cream (Pure Natural ICE Cream) Franchisee invited - AP, 9 Stores in Hyderabad. Pl Call: 9160219191

ASTROLOGY

- తమిళనాడు వైదీస్‌ వరన్‌ కోయిల్‌: తాళపత్రములు చూసి మీ బొటన వేలి ముద్రతో మీ పేర్లు, మీ కుటుంబ సభ్యుల పేర్లు, మీ భవిష్యత్తు, మీ సమస్యలు వాటి పరిష్కారాలు చెప్పబడును. ఆన్‌లైన్‌ ద్వారా చెప్పబడును. విజయవాడ. ✆ 98943 44159, 83176 84903

CATERING

- లక్ష్మీదుర్గా క్యాటరింగ్‌. అన్నివేళల శుభ, అశుభ కార్యక్రమములకు క్యాటరింగ్‌ చేయ బడును. ఇళ్ళకు క్యారేజీలు ఇవ్వబడును. రైలు ప్రయాణీకులకు క్యారేజీ ఇవ్వబడును. Ph: 96524 50286, 63034 13766

HOMECARE SERVICE

- రామకృష్ణ ఓల్డేజ్‌ హోమ్‌ (AP No.1) 24 గం॥లు వృద్ధులకు, పేషెంట్ల సేవకు, బేబీకేర్‌, ఇంటిపని, వంటపనికి పనిమనుషులను మీ ఇంటికి పంపగలము ✆ 95420 855 88, 95423 05588

OLD AGE HOME

- ఆదరణ హోం కేర్‌ సర్వీసెస్‌: అనుభవం కల్గిన ఆయాలు, నర్సులు, AP, TS ఏ ప్రాంతానికైనా (ఆడ/మగ) పని మనుషులను మీ ఇంటి వద్దకే పంపగలము. ✆ 9110518713, 8500877618

PEST CONTROL

- Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్‌, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

వధువు కావలెను

- కమ్మ, 34 సం॥ డ్రైవర్స్‌ కోటి ఆస్తి, నెలకు 50 వేల ఆదాయం గల ఏ బాదరబందీలేని వరునికి కులకట్న ప్రసక్తి లేని సాంప్రదాయ వధువు కావలెను. 9441275534, 9949054914

WANTED

- VJA చుట్టుగుంటలో ఉన్న పాఠశాల నందు ప్రైమరీ తరగతులకు లేడీ టీచర్లు మరియు స్టడీ అవర్స్‌కు ట్యూటర్స్‌ కావలెను. ✆ 9492195945.
- రామకృష్ణ ఓల్డేజ్‌ హోమ్‌ (AP No.1) హైదరాబాద్‌: విజయవాడ కొరకు అకౌంటెంట్స్‌, అడ్మిన్స్‌, మేనేజర్లు స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122
- ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్‌ కంపెనీ నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్‌ మరియు కంప్యూటర్‌ ఆపరేటర్స్‌ కావలెను. Qul: B.Tech/Diploma in Electrical & Any Degree.✆ 98481 20918
- VJA ప్రముఖ ఏసియన్‌ డెంటల్‌ హాస్పిటల్‌ నందు పని చేయుటకు అనుభవం కల్గిన డెంటల్‌ అసిస్టెంట్స్‌ కావలెను. అర్హతను బట్టి శాలరీ ఇవ్వబడును. ✆ 99128 32520
- బ్యాంక్‌ అనుబంధ సంస్థలో పనిచేయుటకు Rtd / VRS Teachers మరియు గృహిణులు కావలెను. అర్హత: SSC / PG. Age: 35+ ✆ 99668 15368, 79819 24301
- అలంకార్‌ స్టీల్‌ ప్రొడక్ట్స్‌, మ్యూజియం రోడ్‌, విజయవాడ. ఫర్నిచర్‌ షోరూమ్‌నకు హెల్పర్‌ Q: X / Inter, ఆఫీస్‌ అసిస్టెంట్‌, Q: డిగ్రీతో కంప్యూటర్‌ & ఎకౌంట్స్‌. స్వయంగా సంప్ర: ✆ 70325 78687
- కెనడా, న్యూజిలాండ్‌ జాబ్‌ గైడెన్స్‌. గ్యారంటీ సక్సెస్‌. Qua: 10th-Degree వివరాలకు pls contact.111 వీసా సర్వీసెస్‌, విజయవాడ. @ 62816 68254
- విజయవాడలో A/C & Coolers రెంటల్‌ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్‌-3, డోర్స్‌ డ్రైవర్లు-3, హెల్పర్లు-6, 30 సం. లోపు జీ. 18-25,000 ట్రైనింగ్‌ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 90300 44671
- రామకృష్ణ గ్రూపు, Hyd, VJA, బెంగుళూరు, చెన్నై కొరకు సూపర్‌వైజర్లు, టీం లీడర్లు, అడ్మిన్స్‌, మేనేజర్లు కొరకు Ex. ఆర్మీ స్టాఫ్‌ కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు ✆ 94916 51122, 94918 21122
- Require Accountant at Sun Motors Royal Enfield Showroom at Machavaram, Vijayawada. Previous experience in Accounts required. ✆ 95423 82368
- ప్రజాశక్తి తెలుగు దిన పత్రికలో డిజైనర్‌ పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగును. అర్హతను బట్టి జీతము. ఇంటర్వ్యూలు ది. 11-09-23న ఉ. 11 గం.లకు ప్రజాశక్తి భవన్‌, కుందవరపల్లి నందు జరుగును. ✆ 94900 99202
- ముదినేపల్లి ప్రాంతంలో సెక్యూరిటీ గార్డ్స్‌ కావలెను. భోజనం, రూమ్‌ సదుపాయం కలదు. అర్హత: 10th, 8 గం॥ డ్యూటీ. వెంటనే కావలెను. Call 99882 29798
- రామకృష్ణ ఓల్డేజ్‌ హోమ్‌ (AP No.1) హైదరాబాద్‌, విజయవాడ కొరకు టెలికాలర్స్‌, కస్టమర్‌ కేర్‌, మార్కెటింగ్‌ టీం, అడ్మిన్స్‌, మేనేజర్లు, అకౌంటెంట్లు, టీమ్‌ లీడర్లు, సూపర్‌వైజర్లు, 10th ఆపైన చదివిన 25-50 సం॥రాలు కల్గిన స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122
- Required Collection Tele Callers (Male / Female and experienced / freshers) for Banks Collection Computer knowledge compulsory. Fixed salary + incentives. Ph: 73820 14052
- కేర్‌ టేకర్స్‌, ఆయాలు, నర్సులు, ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్‌ పేషెంట్లను చూసుకొను నమ్మకమైన M/F కావలెను. Sal: 14-20K వసతి + భోజనం, విజయవాడ ✆ 91608 35559, 78158 35561
- రామకృష్ణ ఓల్డేజ్‌ హోం (AP No.1) విజయవాడ శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను. భోజనం + వసతి కలదు. జీ: 15-16 వేలు. ✆ 8247500792, 8247500683.
- సేల్స్‌ బాయ్స్‌ శాలరీ 15,000/- & సేల్స్‌ గర్ల్స్‌ శాలరీ 12,000/- కావలెను. Age: 18-25, Q: 10th ఆసక్తి గలవారు 10-09-2023న ఉ॥ 10 to మ॥ 2 గ॥ వరకు సాయి శ్రీనివాస పెరల్స్‌ (1 గ్రామ్‌ జ్యూయలరీ), స్వర్ణలోక్‌ కాంప్లెక్స్‌, VJA షాపువద్ద ✆ 98483 17372
- వ్యాన్‌ డ్రైవర్స్‌ కావలెను. & టెలికం టవర్స్‌ వర్క్‌ చేయుటకు 7th to డిగ్రీ, ITI డిప్లొమో చదివిన యువకులు కావలెను. ✆ 6304 122 991
- Join as Govt. LIC Agent earn Rs. 15,000 pm + Stipend P/Full time. Vehicle & Housing Load. Qul : SSC to B.Tech, Age : 21 above ✆ 98858 23566
- Vjaలో నూతనముగా ప్రారంభించే షాంపూ కంపెనీ నందు ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలలో వర్క్‌ చేయుటకు మార్కెటింగ్‌ Executives, డ్రైవర్స్‌ కావలెను ✆ 9391492620
- సేల్స్‌, మార్కెటింగ్‌-అపర్ణ ఇండస్ట్రీస్‌ నందు అన్ని సైజులలో మాడ్యులర్స్‌,DPS, స్టార్టర్స్‌ తయారు చేయబడును. డీలర్స్‌కు, ఏజెన్సీలకు, కస్టమర్స్‌, ఎలక్ట్రికల్‌ వర్క్స్‌ వారికి ఆహ్వానం. జిల్లానందు మార్కెటింగ్‌ ఏజెంట్స్‌కు మంచి జీతం & కమీషన్‌ ✆ 99482 17701
- నక్కలరోడ్‌లోని దంత వైద్యశాల నందు పనిచేయుటకు అసిస్టెంట్లు కావలెను. సంప్రదించాల్సిన ఫోన్‌ ✆ 98496 79454
- Worldfirst కొరియర్‌ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్‌ ఫుల్‌టైం / పార్ట్‌టైం మరియు కంప్యూటర్‌ ఆపరేటర్‌ కావలెను. సంప్ర:✆77027 70217, 77027 70544
- Require Team Leader based at Vijayawada with min 5 yrs exp, @40000 p.m. Salary to work for Castrol India Ltd to handle Sales Executives and Marketing Executives under smollan payroll. Contact @ 98495 61461, 92464 87091
- Wanted Male Marketing Executives Qualification Any Degree. Age Limit: 20 to 45 years. Place of Work Master Minds College, Vijayawada. Salary: Nogotiable. Contact: 9248445612, 8978180832
- విజయవాడలో ప్రముఖ షోరూంలో పని చేయుటకు సెక్యూరిటీగార్డులు, హౌస్‌కీపింగ్‌ (స్త్రీ / పు) & ఆఫీసులో రిసెప్షన్‌ & ఫీల్డ్‌ ఆఫీసర్‌ కావలెను ✆ 92472 71222, 96423 13999
- ఎలక్ట్రీషియన్స్‌ మరియు హెల్పర్స్‌ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు. హౌస్‌ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
- VJA గుంటుపల్లి సైట్‌లో (నైట్‌) పని చేయుటకు & సీతారామపురం సిగ్నల్స్‌ దగ్గర హాస్పిటల్‌లో సెక్యూరిటీ గార్డ్స్‌ కావలెను. 12 గం॥ డ్యూటీ. జీతం: 14K ✆ 93911 11702
- ప్రముఖ గార్మెంట్స్‌ సంస్థకు A.P.లో పని చేయుటకు (1) మార్కెటింగ్‌ మేనేజర్స్‌ (2) మార్కెటింగ్‌ ఎగ్జిక్యూటివ్స్‌ (3) సేల్స్‌ బోయస్‌ వెంటనే కావలెను ✆ 90322 33933
- సెక్యూరిటీ గార్డ్స్‌: ఆటోనగర్‌ బస్‌స్టాండ్‌ సమీపంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్‌ కావలెను. డ్యూటీ 8 గంటలు. జీతం: 14000, వయస్సు: 50 సం॥ల లోపు. ✆ 95020 64738
- కానూరులో ప్రముఖ బిల్డింగ్‌ మెటీరియల్‌ కంపెనీలో లోడింగ్‌ & అన్‌లోడింగ్‌ చేయుటకు వర్కర్స్‌ కావలెను. ఆకర్షణీయమైన జీతం. బీహార్‌, ఒరిస్సా వాళ్ళు మగ/ఆడ పర్వాలేదు. ✆ 85220 87441
- మస్కిటో నెట్‌ డోర్స్‌ తయారు చేయుటకు వర్కర్స్‌ కావలెను. పురుషులు మాత్రమే. వయస్సు: 18 నుండి 30 సం॥లు. సూర్యారావుపేట, విజయవాడ. ✆ 74021 43999
- Wanted Female Tele Callers & Operations in Vijayawaa & Gosala. Sal: 12000 to 18000 & Office Girl (5000-7000) Ph: 99850 82333
- VJA & పరిసరాలలో ప్రముఖఅప్లయన్సెస్‌ కంపెనీ సర్వీస్‌సెంటర్‌నందు పనిచేయుటకు A/c., రిఫ్రిజిరేటర్‌, వాషింగ్‌ మెషిన్‌, LED సర్వీస్‌ టెక్నీషియన్స్‌ కావలెను. ✆ 93944 44540, 62812 88012
- Wanted Qualified Teachers for Primary Maths, Science, Social & English, Salary : 15K, S.T.R. E.M. High School ✆ 70328 50712
- ప్రముఖ కేబుల్‌ సంస్థ విజయవాడ, నెల్లూరు వైజాగ్‌ నందు ఫీల్డ్‌ వర్క్‌ చేయుటకు వర్కర్స్‌ కావలెను. Qul:9th,10th, ITI, ఇంటర్‌; Sal: 10,000/- to 15,000/-. Ph: 9347017891, 9115456456
- విజయవాడలో కొత్తగా తెరవబడిన ABS కంపెనీలో M/F అభ్యర్థులు కావలెను. అర్హత: 10th, ఇంటర్‌, వయస్సు: 18-30, జీ. 14K to 20K, ఫుడ్‌, రూమ్‌ ఫ్రీ. ✆ 93981 50197, 85558 58908
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్‌/ ఫుల్‌టైమ్‌గా వర్క్‌ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. Cont: 91777 36926
- హరేకృష్ణ హోంకేర్‌ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్‌ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీతం 18K, హైదరాబాద్‌ ఫోన్‌:9640258899, విజయవాడ:9640648899
- కస్టమైజ్డ్‌ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్‌ కావలెను. జీ. 12000 - 35000/- ఫ్రీ రూమ్‌+భోజనం. HYD Ph: 8919613984
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్‌ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్‌ చేయండి. సంప్ర. 9573633520, 9059633520
- రామకృష్ణ ఓల్డేజ్‌ హోం (APNo.1) హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం + వసతి, జీతం 15-16 వేలు. ఫోన్‌. 9618802390, 9912611122
- సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. KPHB, Hyd. ఫోన్‌ : 8019117633

FACULTY TEACHERS

- WANTED Maths & English Teachers immediately for H,C, Cont directly Vamsi High School, Undavalli Centre. Ph: 9848166010, 9848188610